
# ANTI-RAGGING AWARENESS PROGRAMME 23-02-2022











## ర్యాగింగ్ నియంత్రణపై అవగాహన

శృంగవరపుకోట: శృంగవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ర్యాగింగ్ నిరోధక అవగాహన సదస్సు నిర్వహించారు. ర్యాగింగ్ చట్ట వ్యతిరేకమని సీఐ సింహాద్రి నాయుడు అన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులకు ఆరు నెలల నుంచి పది సంవత్సరాల వరకు శిక్ష పడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ కేశవరావు, ఎస్.ఐ తారకేశ్వరరావు, అధ్యాపకులు ఉన్నారు.










# AWARENESS PROGRAMME ON
# CHILD MARRIAGE PREVENTION (26 MARCH 2022)





















# International Women's Day (08/03/2022)
















పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిహెచ్ కేశవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలల్లో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని ప్రసంగించారు.

# CHILD MARRIAGES AND POKSO ACT

## 29 March 2022

## తల్లిదండ్రులను స్నేహితులుగా భావించాలి

శృంగవరపుకోట: ప్రతి బాలిక తల్లిదండ్రులను స్నేహితులుగా భావించాలని శృంగవరపుకోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన బాల్య వివాహాలు, పోక్సో చట్టం అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. బాలికలు తల్లిదండ్రులతో ప్రతి విషయాన్ని చర్చించినప్పుడే వారి భవిష్యత్ బాగుంటుందన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. రాజేశ్వరి, శిశు సంక్షేమ చైర్‌పెర్సన్ హిమ బిందు, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ కేశవరావు, తహసీల్దార్ డి.శ్రీనివాసరావు ఐసీడీఎస్ పీవో ఉమ తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎస్.కోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి






## పోక్సో చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - శృంగవరపుకోట

విద్యార్థులకు పోక్సో చట్టాలపై అవగాహన కల్పించాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. రాజేశ్వరి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ జి. హిమబిందు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిడిపిఒ రమ అధ్యక్షతన మంగళవారం బాల్య వివాహాలు, పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలలో జిల్లా మొదటి స్థానంలో ఉందని, గత పదేళ్లలో అందిన ఫిర్యాదుల ఆధారంగా జిల్లాలో 19 బాల్యవివాహాలను జరగకుండా నిలుపుదల చేయగలిగామని తెలిపారు. కొంతమంది తల్లిదండ్రులు ఆడ పిల్లలు సరిగా చదవడం లేదని, బయటకు పంపిస్తే భయంగా ఉంటుందని, పెళ్లి చేసేస్తే ఒక బాధ్యత తీరిపోతుందన్న సాకుతో బాల్య వివాహాలకు పూనుకుంటున్నారని, సెల్ ఫోన్ వాడకం పెరిగిన తరువాత సెల్ ఫోన్ల వల్ల ఎన్నో జీవితాలు నాశనం అయ్యాయ గుర్తు చేశారు. ఆడపిల్లలను చదువుకొనిస్తే బాల్య వివాహాలు తగ్గుతాయని 18 సంవత్సరాలు నిండకుండా ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయాలని చూస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి సమాచారం అందించాలని కోరారు. అనంతరం వైస్ ఎంపిపి ఇందుకూరి సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతి విషయాన్ని తల్లిదండ్రులకు తెలియ పరచాలని అలా చేయగలిగితే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు, తహశీల్దార్ శ్రీనివాస రావు, ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి. సంధ్య రాణి, అంగన్వాడీ సూపర్‌వైజర్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ హిమబిందు



